17 నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,18 మే 2024

డోలుతో గర్భిణీ తరలింపు

కుక్కునూరు,మేజర్‌న్యూస్ : వలస గిరిజన గర్భిని మహిళకు శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో గిరిజనులుడోలుతో గుండుగూడెం వరకు తీసుకువచ్చారు. అనంతరం అక్కడనుండి అంబులెన్స్‌లో కుక్కునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడంతో అక్కడీ డాక్టర్ శ్రీనివాస్ సరేనా సమయానికి ఆగర్భిణీకి వైద్యం అందించడంతో శిశువు జన్మించారు ఆపుట్టిన శిశువు తక్కువ బరువు ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

చంద్రబాబుతో రఘురామ కృష్ణంరాజు భేటీ

భీమవరం,మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో శుక్రవారం ఎంపీ, ప్రస్తుత ఉండి టిడిపి అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు భేటీ అయ్యారు. ఉండవల్లిలోని చంద్రబాబు గృహంలో ఆయనకలిశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిస్థితులనువారు చర్చించారు. ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో తప్పక విజయం సాధిస్తుందనిఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు వ్యాఖ్యానించినట్టు సమాచారం.అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో కన్నా ఎక్కువ సీట్లు గెలుస్తామంటూ చేసిన వ్యాఖ్యలపై కూడా వారిద్దరూ చర్చించినట్లు తెలిసింది.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మరింత భద్రత

- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ

ఏలూరు,మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అనంతరం ఈవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత మరింత పటిష్టం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా,జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలను ఆదేశించారు. ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షించారు. ప్రతిరోజు స్ట్రాంగ్ రూమ్‌లను రిటర్నింగ్ అధికారులు సందర్శించి లాగ్‌బుక్, వీడియో చిత్రీకరణలను నిర్వహించి జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. ఏలూరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, జిల్లాలో శాంతి భద్రతలకు తీసుకోవల్సిన చర్యలను వివరించారు.ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాల్లో అవాస్తవాలు ప్రసారం జరిగితే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.ఈవీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి డిఆర్ఓ ఎన్ఎస్ కె.ఖాజావలి, కలెక్టరేట్ ఎవో కె.కాశీవిశ్వేశ్వరరావు,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యం.ముక్కంటి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.బాబ్జి ఎలక్షన్ సెల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆసుపత్రికి పరుగులు

కుక్కునూరు,మేజర్‌న్యూస్:మండలపరిధిలోని కురుమూలతోగుకి చెందిన 7గురుకో సాయి గుంపుకు చెందిన అరుగు మొత్తం 13 మంది వలస గిరిజనులు అతి సారంతో బాధపడుతూ భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆ వలస గిరిజన గ్రామాలలో గ్రామస్తులు భయపడుతూప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని నివసిస్తున్నారు.

అధికారుల స్పందన:

పై విషయాన్ని తెలుసుకున్న అధికారులు గత 3 రోజుల నుండిఆగ్రామాలలోపారిశుధ్య కార్యక్రమాలు వైద్య శిబిరాలు మినరల్ వాటర్ సప్లై ఇలా మొదలైన కార్యక్రమాలన్నీ గ్రామ స్థాయి అధికారుల నుండిమండల స్థాయి అధికారుల వరకు స్పందించి గిరిజనులకు ఏర్పాట్లు చేస్తున్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్దకు

ఏ ఒక్కరికి ప్రవేశం లేదు

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం,మేజర్‌న్యూస్: భీమవరం విష్ణు కాలేజీలో భద్రపరిచిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి, భద్రతా అధికారులతో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. పరిశీలన అనంతరం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన సందర్శికుల పుస్తకం నందు జిల్లా ఎన్నికల అధికారి సంతకం చేశారు. భద్రతా అధికారులతో మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌లు భద్రత దృష్ట్యా అనుముతులేని ఏఒక్కరిని స్ట్రాంగ్ రూమ్‌ల ప్రదేశానికి అనుమతించవద్దని, ఐడికార్డులు కలిగిన వ్యక్తులకు సంబంధించి ఐడి కార్డును, వ్యక్తులను పూర్తిగా తనిఖీ చేసిన మీదటే నిర్దేశించిన ప్రాంతం వరకు మాత్రమే ఆఅనుమతించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికి సెల్ ఫోన్ తీసుకువెళ్లడానికి అనుమతి లేదని, అనుమతి ఉన్న వ్యక్తుల వద్ద నుండి కూడా సెల్ ఫోన్ డిపాజిట్ చేసుకుని మాత్రమే అనుమతించాలన్నారు. ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకుసెగ్మెంట్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్‌లనువిష్ణు కాలేజీ నందు, భీమవరం,ఉండి,తాడేపల్లిగూడెం సెగ్మెంట్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్‌లను ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూమ్‌ల నందు భద్రపరచడం జరిగింది. స్ట్రాంగ్ రూములు తనిఖీలు సందర్భంలో జిల్లారెవెన్యూఅధికారిజె. ఉదయభాస్కరరావు, పోలీస్ అధికారులు, తదితరులు ఉన్నారు.

మండల స్థాయి స్టాక్ పాయింటు తనిఖీ

భీమడోలు,మేజర్‌న్యూస్ : విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శనివారం తన జిల్లా పర్యటనలో భాగంగా భీమడోలు హైస్కూల్ ను సందర్శించనున్నారని సమగ్ర శిక్ష సి.ఎం.ఒ. రవీంద్ర తెలిపారు.ఈమేరకుచేపట్టినసన్నాహక కార్యక్రమాలను పరిశీలించేందుకు ఆయన శుక్రవారం హైస్కూల్‌ను సందర్శించారు. ఈయనతో పాటు సందర్శనలో సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అదనపు సమన్వయకర్త సోమశేఖర్ పాల్గొన్నారు. వారు విద్యా కానుకలను భద్రపరిచిన మండల స్థాయి స్టాక్ పాయింట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు శ్రీనివాసరావు,భాస్కర్‌కుమార్ మండలానికి 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 38,503 పాఠ్యపుస్తకాలు అవసరం కాక ఇంతవరకు 28, 182 పాఠ్యపుస్తకాలు స్టాక్ పాయింట్లకు చేరాయని తెలిపారు.వీటిలో8,9,10వ తరగతికి సంబంధించి అన్ని టైటిల్‌లకు చెందిన 21,5 78 పాఠ్య పుస్తకాలు ఉన్నాయన్నారు. ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు వివిధ టైటిల్స్ చెందిన 6,6 04 పాఠ్యపుస్తకాలు పుస్తకాలు వచ్చాయని,మిగిలినవి రావాల్సి ఉందని చెప్పారు. సమగ్ర శిక్ష సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ మెటీరియల్ విభాగం ద్వారా తలుపులు, కిటికీలురావాల్సి ఉందని అవి వస్తేఅదనపు తరగతి గదుల సేవలు అందుబాటులోనికి వస్తాయని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస రావు వారి దృష్టికి తెచ్చారు.

స్ట్రాంగ్ రూమ్‌కు పోస్టల్ బ్యాలెట్, హెు ఓటింగ్ బాక్సులు తరలింపు

భీమవరం,మేజర్‌న్యూస్:నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్, హెు ఓటింగ్ బాక్సులను పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్ లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రతిష్ట భద్రత మధ్య విష్ణు కాలేజీ స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరిగిందని నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సందర్శికుల రిజిస్టర్ నందు సుమిత్ కుమార్ సంతకం చేశారు. తొలుత శుక్రవారం ఉదయం స్ట్రాంగ్ రూమ్‌ను పోటీలో అభ్యర్థులు,ఏజెంట్ లు సమక్షంలో ఓపెన్ చేసి అందరికీ బ్యాలెట్ బాక్స్ లను చూపించి తిరిగి సీల్ చేశారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ను 13,347 మంది, హెూం ఓటింగ్ 1,089 మంది మొత్తం 14,433 మంది వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సిహెచ్. దుర్గ ప్రసాద్,ఎలక్షన్ డి టీ ఎం.సన్యాసిరావు, వైయస్సార్సీపి పార్టీకి చెందిన మేడిది జాన్సన్, ఆర్‌వి ప్రసాద్,టిడిపిపార్టీకి చెందిన మరపట్ల శ్యాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన తమలంపూడి వంశీ శ్రీనివాస్ రావు, నల్లిమిల్లి అబ్రహం, స్వతంత్ర అభ్యర్థులు కాకర రాజ్ కుమార్, అద్దంకి దొరబాబు, తోలేటి రామ దుర్గాప్రసాద్, మేడపా వెంకట వరహాల రెడ్డి, తదితరులు ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల ఆకస్మిక తనిఖీ

- మూడంచెల భద్రత - కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్
- కంట్రోల్ రూమ్ పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేసిన కలెక్టర్

ఏలూరు,మేజర్‌న్యూస్:సార్వత్రికఎన్నికల అనంతరంఈవిఎంలు భద్ర పరచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రతతోపాటు నిరంతర పర్యవేక్షణ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్, ఏలూరు సర్ సిఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ లను ఆకస్మిక తనిఖీ చేశారు.స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటుచేసిన భద్రతా చర్యలను ఆయనపరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియపైఏలూరుఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, పోలీస్ అధికారులతో సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు.సిఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈవిఎంలు భద్రపరచిన ఏలూరు పార్లమెంట్, మిగిలిన అసెంబ్లీ నియోజక వర్గాల స్ట్రాంగ్‌రూంలను పరిశీలించారు. పరిశీలన అనంతరం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన విజిట్ పుస్తకంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సంతకం చేశారు.అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లోపోస్టల్ బ్యాలెట్లు భద్రపరచిన తీరును ఆయన పరిశీలిం చారు.భద్రతా వ్యవస్థ పర్యవేక్షణకు డిఎస్పీ స్థాయిలో నియమించిన అధికారులతో భద్రతా చర్యలపై ఆయన సమీక్షించారు.

స్ట్రాంగ్ రూమ్‌ల ఆవరణలో పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణను కలెక్టర్ ఆదేశించారు. మొదటి అంచెలో కేంద్ర సాయుధ బలగాలు, రెండవ అంచెలో ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు, మూడవ అంచెలో స్థానిక పోలీసులు 24 గంటలు పాటు రక్షణగా ఉండేలా ఏర్పాటు చేశారు.

చింతమనేని,అనుచరులపై కేసు నమోదు

- అరెస్టు కోసం 2ప్రత్యేక బృందాలు
- జిల్లా ఎస్పీ వెల్లడి

ఏలూరు,మేజర్ న్యూస్ : పెదవేగి పి.యస్. క్రైమ్ నంబరు 18/2024 కేసులో ముద్దాయి ని పోలీస్ స్టేషన్ నుండి తీసుకువెళ్లిన కేసులో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, వారి అనుచరులపై పోలీసుల కేసు నమోదు చేశారు.పెదవేగి మండలం కొప్పులవారిగూడెం గ్రామానికి చెందిన తాళ్లూరి రాజశేఖర్ అనే వ్యక్తిని ఈనెల 16వ తేదీన అరెస్టు చేసి, పోలీసు స్టేషన్‌లో ఉంచి, జుడిషియల్ రిమాండ్‌కు పంపుటకు సిద్ధపడుతుండగా,మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎన్‌డిఏ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ కొంతమంది అనుచరులతో పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసు కస్టడీలో ఉన్న ముద్దాయి తాళ్లూరి రాజశేఖర్ ను దౌర్జన్యముగా అక్కడ నుండి తీసుకుని వెళ్లిపోవడం జరిగింది. ఈ నేరానికి సంబంధించి చింతమనేని ప్రభాకర్, వారి అనుచరులపై పలు సెక్షన్‌ల క్రింద ది 16వ తేదినకేసునమోదు చేయడం జరిగింది.ఈ కేసు లో నిందుతులను అరెస్టు చేయడం కోసం ఇన్స్పెక్టర్ స్థాయితో కూడిన రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. కేసు దర్యాప్తులో ఉన్నదని జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపై చర్యలు

- టూ టౌన్ పోలీసులకు జిల్లా ఎస్‌పి మేరి ప్రశాంతి ఆదేశం

ఏలూరు,మేజర్‌న్యూస్: జిల్లా ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాజకీయ పార్టీలకు చెందిన కొంతమంది వ్యక్తులు ప్రజాశాంతికి భంగం కలిగేలాగా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడుతున్నారని,వాటి నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలను గురించి ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులకు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి దశ దిశ కల్పించారు. ఈ సందర్భంగా అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రాంతాలలో ముందస్తు చర్యలలో భాగంగా పోలీస్ పికెట్‌లను ఏర్పాటు చేయాలని, గతంలో అల్లర్లకు పూనుకున్నటువంటి వ్యక్తులను గుర్తించి ముందస్తు చర్యలుగా బైండోవర్ చేయాలని ఆదేశించారు. వారిపై గట్టిగా నిఘా ఉంచాలని,ముందస్తు సమాచారాన్ని సేకరించి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాశాంతికి భంగం కలగకుండా పటిష్టమైన ముందస్తు చర్యలను అధికారులు తీసుకోవాలని అన్నారు. ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక ప్రాంతాలలో గస్తీనిపెంచాలని,ప్రశాంతమైనటువంటి వాతావరణం కల్పించుట కొరకు మేమున్నామని ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లా ఎస్పీతో పాటుగా ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు,టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్,ఎస్సైలు మదీనా భాష సాధిక్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలపై ముఖేష్ కుమార్ మీనా సమీక్ష

భీమవరం,మేజర్‌న్యూస్: రాష్ట్ర సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం సాయంత్రం సాధారణ ఎన్నికలు-2024లోభాగంగాకౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎంలు, వీవీప్యాట్‌లు భద్రత, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఐ.జి.లు, డి.ఐ.జి.లు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్,జిల్లాఎన్నికలఅధికారిసుమిత్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల పాల్గొన్నారు.

రహదారుల ప్యాచ్ వర్క్ పనులు పరిశీలన

- పనుల్లో నాణ్యత వుండాలి : జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు పట్టణంలో రహదారులు, భవనాల శాఖ ద్వారా చేపట్టి పూర్తిచేసిన రహదార్ల ప్యాచ్ వర్క్ పనులను ఆర్‌అండ్‌బిఎస్ఇ జి.జాన్ మోషేతో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు.శుక్రవారంఏలూరుపట్టణంలో ఆర్‌అండ్‌బి (యండిఆర్) కోటి రూపాయలు నిధులతో మంజూరైన 4రోడ్లకు పూర్తయిన ప్యాచ్ వర్క్ పనులులో లింక్ రోడ్డు ఏలూరు-కైకలూరు, చాటుపర్రు, ఈకె రోడ్డు వయా క్లాక్ టవర్ నుండి ఏలూరు టౌన్ వరకు, పాత బస్టాండ్ నుండి గజ్జలవారి చెరువు వరకు, గూడ్స్ షెడ్ రోడ్డు నుండి రైల్వే స్టేషన్ వివి రోడ్డు వరకు ప్యాచ్ వర్క్ లు పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆర్‌అండ్‌బి అధికారులతో కలిసి ఏలూరు-కైకలూరు వెళ్లే రోడ్డు, పాత బస్టాండ్ నుండి గజ్జలవారి చెరువు వరకు వేసిన ప్యాచ్ వర్క్‌లను పరిశీలించి,స్థానికలను రోడ్డు పనులపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఆర్‌అండ్‌బి డిఇ గోవింద మోహన్, ఇఇ వై.వి. కిషోర్ బాపూజీ,ఎఇ శేషుకుమార్, తదితరులు ఉన్నారు.

చిన్నంపేట గ్రామంలో వైద్య శిబిరం

- గ్రామస్తులకు రక్త పరిక్షలు

చాట్రాయి,మేజర్‌న్యూస్: చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో 5 బృందాలు ఇంటింటి సర్వేను నిర్వహిస్తున్నాయని చాట్రాయి తహసిల్దార్ మక్సూద్ అలీ తెలిపారు. శుక్రవారం వైద్య అధికారులు ఎం.పి.డి.ఒతో కలిసి చిన్నంపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరంలో పలు గ్రామస్తులను పరీక్షించిన అనంతరం రక్త పరిక్షలు చేయించుకోవాలని తెలిపడం జరిగిందన్నారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చిన్నంపేట గ్రామస్తులకు వైద్య, రక్త పరిక్షలు చేయు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. గ్రామంలో మురుగు కాలువలు, అశుభ్రంగా ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ మరియు సున్నం చల్లించి శానిటేషన్ పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో జ్వరాలు తగ్గేవరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. గ్రామంలో ఎటువంటి విష జ్వరాలు లేవని వైద్య అధికారులు తెలపడం జరిగిందని ఈ మేరకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదని ఆయన తెలిపారు.

రైతుల అరెస్ట్ అన్యాయం - సిపిఎం

నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని రుస్తుంబాదలో జరిగిన రైతుల అరెస్టులను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిం చింది. శుక్రవారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు ప్రకటన విడుదల చేసారు. రైతులకు అవగాహన కల్పించి, వారికి నష్ట పరిహారం చెల్లించిన తర్వాతనే ఓ యన్ జి సి అధికారులు పైప్ లైన్ పనులను చేపట్టాలన్నారు.

అంతవరకు తాత్కాలంగా పని నిలుపుదల చేయాలన్నారు. రైతులతో సమావేశం ఏర్పరిచి వారిలోభయాందోళన పోగొట్టాలన్నారు. నష్ట పరిహారం జాప్యం చేయకుండా వెంటనే ఇవ్వాలన్నారు. పోలీస్ బందోబస్తుతో పనులు చేయడం సరికాదన్నారు. భవిష్యత్తులో ప్రమాదం జరిగితే ఓఎన్జిసి అధికారులదే బాధ్యతఅని పెద్దిరాజు అన్నారు.

నేడు వాసవి మాత జయంతి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాత జన్మ దినం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ముందుగా శనివారం ఉదయం 8:30 గంటలకు బైక్ ర్యాలీ అనంతరం సుమారు 10 గంటలకు 108 కలశాలతో 108 మంది మహిళలు చేతబూని వాసవి మాత నామస్మరణలతో ఆలయ ప్రదక్షణ చేస్తారు. అనంతరం పంచా మృతాలతో, ఫల రసాలతో, సుగంధద్రవ్యాలతో కూడిన 108 కలశాలలోని ద్రవ్యాలను వాసవి మాతకు అభిషేకిస్తారు. తదనంతరం 12:30 గంటలకు తీర్థప్రసాదాలు అందజేస్తారు. పురోహితుల ఆశీర్వచనాల అనంతరం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు కొల్లేపర రాము, కార్యదర్శి నున్న సుందర్రావు, కోశాధికారి బోగవిల్లి రమేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్ మరియు ఆర్యవైశ్య సంఘ ముఖ్య సభ్యులు వాసవి క్లబ్ వనితా క్లబ్ మహిళా సంఘం సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సౌకర్యాలు అందజేయనున్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం ప్రత్యేక అధికారులు

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లాలో వర్ష సూచనల కారణంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు మండల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్లో ఇప్పటివరకు 2 లక్షల 16 వేల 740 మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయం లక్ష్యానికి గాను లక్షలా 98 వేల 120 మెట్రిక్ టన్నుల ధాన్యమును ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసి, అనుసంధానం చేయబడిన రైస్ మిల్లులకు రాండమ్ సెలక్షన్ ద్వారా తరలించడం జరిగిందని,225.67 కోట్ల రూపాయలు రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి చెప్పారు.

ఓఎన్‌జిసి పైపు లైన్ పనులు నిలిపి వేయాలి

– ఎన్‌డిఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్

నర్సాపురంరూరల్,మేజర్న్యూస్: నర్సాపురం మండలంలోని రుస్తుంబాద పంచాయితీలో ఓ ఎన్‌జిసి వారి ఆధ్వర్యంలో చేపట్టిన పైప్ లైన్ నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రస్తుంబాద గ్రామంలో చేపట్టిన పనులను నిలుపుదల చేయాలని గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. జనసేనపార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బొమ్మిడి నాయకర్,హుటాహుటిన పైప్ లైన్ నిర్మాణ పనులు చేపడుతున్న ప్రాంతాన్ని సందర్శించి,గ్రామస్థులు, రైతులతో విషయాన్ని తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, తహసీల్దార్, ఓ.ఎన్.జి.సి అధికారులతో మాట్లాడి, తాత్కాలికంగా రైతుల పొలాల నుండి చేపట్టిన పైప్ లైన్ నిర్మాణ పనులను నిలుపుదల చేయించారు. అనంతరం మీడియాప్రతినిధులతోనాయకర్ మాట్లాడుతూ,సీతారామ పురం నుండి వైఎస్ పాలెం,రుస్తుంబాద గ్రామాలలో రైతుల పొలాల్లో చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణపనులద్వారారైతులుతీవ్రంగా నష్టపోతున్నా రని,అంతేగాక స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. వారికి న్యాయం చేయాలని అంతేగాక వారిలో ఉన్న భయాన్ని పోగొట్టిన అనంతరం ఈ పనులను చేపట్టాలని, అప్పటివరకు రైతుల పొలాల్లో చేపట్టిన పైప్ లైన్ నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్,బందెల రవీంద్ర,పులి భుజంగరావు,యడ్లపల్లి మహేష్, పులి శ్రీరాములు,కాకుమాళ్ళ బాబి, యడ్లపల్లి తాతాజీ, పోలిశెట్టి బాలు వెంకన్న, యడ్లపల్లి పద్మారావు సాయి,గాది ఆలం ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

భీమడోలు,మేజర్ న్యూస్ : మండల పరిధిలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ కార్యక్రమం పూర్తయిందని వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. మండల పరిధిలో 12,720 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు జరగగా సుమారు 52 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుందని అంచనాలు ఉన్నాయన్నారు.

ధాన్యం సేకరణకు ప్రత్యేకించిన 14 రైతు భరోసా కేంద్రాలు,వాటికి అదనంగా రైతు సేవా సహకార సంఘాలు సంయుక్తంగా చేపట్టిన చర్యల కారణంగా 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందన్నారు. మిగిలిన ధాన్యం ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా కొనుగోళ్ళు జరిగాయన్నారు. ఈ క్రమంలో ఏప్రిల్ 28వ తేదీ వరకు జరిగిన ధాన్యం సేకరణ సొమ్ముల చెల్లింపు పూర్తయిందని, త్వరలోనే ఇతర బకాయిలు మంజూరు కానున్నట్లు చెప్పారు.

18 నుండి జాతీయ స్థాయి నృత్య పోటీలు

- బివిఆర్ కళా కేంద్రంలో జాతీయ నాటకోత్సవాలు

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: బివిఆర్ కళా కేంద్రం ఆధ్వర్యంలో జాతీయస్థాయి నృత్య పోటీలు, 31వ జాతీయస్థాయి ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరుగు నాటక పోటీలకు ఏర్పాట్లు చేసినట్లు బివిఆర్ కళాకేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు తెలిపారు. ఈనెల 18 19 తేదీలలో తాడేపల్లిగూడెం సుబ్బారావు పేట లోని బివిఆర్ కన్వెన్షన్ సెంటర్లో జాతీయస్థాయి నృత్య పోటీలు జరగనున్నాయని తెలియజేశారు. కూచిపూడి భరతనాట్యం కథకెళి తదితర నృత్యాలను ప్రదర్శిస్తారు. దాదాపు 10రాష్ట్రాలనుంచి నృత్య కారులుఈకార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. నూతలపాటి సాంబయ్య మాస్టారు ఈ నాటకోత్సవాలను ఎంపిక చేయడంతోపాటున్యాయంనిర్ణయతగా వ్యవహరిస్తారన్నారు. చారిత్రక నాటిక, ఘంటసాల నాటకాల్ని ప్రదర్శిస్తారు ఈ రెండు సురభి ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీల్లో ప్రదర్శిస్తారు.

నేటి నుండి ఏజెన్సీ మండలాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

వేలేరుపాడుమేజర్ న్యూస్: స్థానిక వేలేరుపాడు,కుక్కునూరు ఏజెన్సీ మండలాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు 3 రోజుల పాటు చేపడుతున్నట్టు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. శుక్రవారంఈ నెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న పారిశుధ్య కార్యక్రమాలు 19వ తేదీ వరకు జరుగుతాయని అన్నారు. విస్తరణ అధికారుల పర్యవేక్షణలో జరుగు కార్యక్రమాలలో పంచాయతీ మురుగు కాలవలు, రోడ్లు శుభ్రం చేయడం, రోడ్డుకు ఇరుపక్కల చెత్త చెదారం తీయడం, త్రాగునీరు ట్యాంకులు క్లోరిన్ చేయడం, దోమల నివారణ కోసం ఫాగ్గింగ్ తదితర కార్యక్రమాలతో పాటు నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినకుండా,కాచి చల్లార్చిన నీరు త్రాగే విధంగా ప్రజలను అప్రమత్తం చేస్తారని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు.

జిల్లా కలెక్టర్‌కు ఎన్జీజీవోల అభినందనలు

ఏలూరు,మేజర్న్యూస్: స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్‌ని కల్సి సార్వత్రిక ఎన్నికలు సజావుగా,ప్రశాంతంగా నిర్వహించినదుకువారికిపూల మొక్కనిచ్చి,శాలువాకప్పి సన్మానించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్. కార్యదర్శి నెరుసు రామారావు. ఈ సందర్భంగా చోడగిరి శ్రీనివాస్ కలెక్టర్‌తో మాట్లాడుతూదూర ప్రాంతాలకు బస్‌లు ఏర్పాట్లు తక్కువ అయ్యాయని,రెమ్యునరేషన్ విషయంవారిదృష్టికి తీసుకొని వెళితే పోలింగ్ ట్రైనింగ్ క్లాస్స్,, పోలింగ్ రోజు,మర్నాడుకి కలిపి5రోజుల రెమ్యునరేషన్‌ని ఇచ్చామని కలెక్టర్ తెలుపుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులు పోలింగ్ సిబ్బంది మహిళలతో సహా చాలాబాగా పనిచేశారని, రాత్రి అయ్యేవరకు పోలింగ్ జరిగినా ఉద్యోగులు కష్టపడిపనిచేశారని,వారందరికీ అభినందనలు తెలుపుతూ,త్వరలోనేవారినిసత్కరించటం జరుగుతుం దని కలెక్టర్ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు తాలూకా అధ్యక్షుడు గొన్నోరి శ్రీధర్ రాజు,కార్యదర్శి కె.సత్యనారా యణ,జిల్లా ఎన్జీవోస్ నాయకులు నోరిశ్రీనివాస్, నారాయణ నాయుడు,నరేంద్ర,పూడిశ్రీనివాస్,గంగాధర్,హరినారాయణ, మహిళా విభాగం సభ్యులుసత్యభారతి,మల్లిక,నాగమణి, జగదీశ్వరి ,క్లాస్4సంఘంనాయకులువై.శ్రీనివాస్,ఎస్.శివ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

ఏలూరు,మేజర్ న్యూస్: సార్వత్రికల ఎన్నికల అనంతరం ఈవీఎం ప్యాడ్‌లను ఏలూరు సిఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎం బాక్స్‌లు ఏలూరు జిల్లాలో ఉన్న ఎం.పి,అసెంబ్లీ నియోజకవర్గలకు చెందిన ఈవీఎం బాక్స్ లు భద్రపరిచి 3 అంచెల భద్రత కల్పించిన నేపథ్యంలో శుక్రవారం ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లో వద్ద భద్రతను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతను నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ నిర్వహణలో అలసత్వం వహించకుండా అప్రమత్తతో ఉండాలని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు పనితీరుల గురించి అధికారులకు తగిన సూచనలు ,సలహాలు ఆదేశాలు ఇచ్చారు. ఎస్పీతో పాటుగా ఏ.అర్ అదనపు ఎస్పీ,ఎన్.ఎస్.ఎస్ శేఖర్,ఏ.అర్ డిఎస్పీ శ్రీహరి రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు,3టౌన్ ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాసరావు,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి రచనలు డిజిటలైజ్ చెయ్యాలి

ఏలూరు,మేజర్న్యూస్: వీరబ్రహ్మేంద్రస్వామి వ్రాశిన తాళపత్ర గ్రంధాలను డిజటలైజ్ చెయ్యాలని పండితులకు మాత్రమే పరిమితమైన ఆత్మవిద్య వేదవిద్య యోగవిద్యను కులమత బేధం లేకుండా పామరులకుసయితంపంచిపెట్టిన మహిమాన్మితుడు పోతులూరివీర బ్రహ్మేంద్ర స్వామియని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణధర్మపీఠం ప్రధానసంచాలకులు అప్పలభక్తుల శివకేశవరావు శివశ్రీ పేర్కొన్నారు. వైశాఖశుద్ధదశమి శుక్రవారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనామహోత్స వాలు జిల్లావ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామగ్రామానా నిర్వహించారు ఏలూరు పట్టణంలోని శ్రీవిశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలోపవర్ పేట సంఘ కార్యాలయంలోను పడమటవీధిబ్రహ్మంగారిఆలయంలోను మాదేపల్లి బ్రహ్మంగారి ఆలయంలోను బ్రహ్మంగారి ఆరాధనా మహోత్సవాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.స్వామివారు వ్రాశిన అనేకతాళపత్రగ్రంధాలు కాలగర్భంలో కలిశిపోతున్నాయని వీటన్నిటిని శేకరించి డిజిటలైజేషన్ చెయ్యవలశినబాధ్యతప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ఆరాధనాకార్యక్రమంలో శ్రీవిశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ అధ్యక్షులు సింహాద్రి భృంగాచార్యలు కార్యదర్శి మానేపల్లి నాగేశ్వరరావు గౌరవ అధ్యక్షులు వేములదుర్గాప్రసాద్ వడ్రంపనివారల సంక్షేమసంఘ అధ్యక్షులు పొట్నూరిశివరావు ఆంధ్రప్రదేశ్‌విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లక్కోజు రాజగోపాలాచారి తదిరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆఫిస్ సందర్శించిన ఆర్డిఎంఏ

నర్సాపురం,మేజర్న్యూస్: మున్సిపల్ రాజమండ్రి రీజినల్ డైరెక్టర్ సత్యనారాయణ(అడ్మినిస్ట్రేషన్) నరసాపురం మున్సిపాలిటీని సందర్శించారు. సాధారణ తనిఖీలోభాగంగాశుక్రవారంసందర్శించి, ఉద్యోగులు, సచివాలయం కార్యదర్శులుతో సమావేశం నిర్వహించా రు. మునిసిపల్ కమీషనర్ పనితీరు, సచివాలయం ఉద్యోగుల పనితీరు ను ప్రశంసించారు.ప్రజల అవసరాలు తీరుస్తూ సత్వర సేవలు అందించాలని సూచించారుఈ నెల 31 న పదవి విరమణ చేయబోతున్న సత్యనారాయణను కమీషనర్,డాక్టర్ కే వెంకటేశ్వర రావు,మునిసిపల్ఉద్యోగులు, సచివాలయం ఉద్యోగులు పూలమాల, శాలువాలతో సత్కరించారు.

ఏలూరు జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ ఆదేశాలపై ఏలూరు జిల్లా వ్యాప్తంగా సాయుధ దళాలు సి.ఏ.పి. ఎఫ్ పోలీస్ సిబ్బంది అన్ని పోలీస్ స్టేషన్ పరిధి లలో సమస్యాత్మక ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్‌ని ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అనుమానాస్పద ఇళ్లలో క్షుణ్ణంగా పరిశీలన చేసి ఏమైనా అనుమానాస్పదమైనటువంటి సామాన్లను ఉన్నది లేనిది అనే విషయాలపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించినారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతములలో ఇప్పటికే పికెట్ లను ఏర్పాటు చేసినట్లు, ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించే లాగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజాశాంతికి భంగం కలిగించే లాగా ఎవరైనా ప్రవర్తించే సమయంలో సమాచారాన్ని పోలీసు వారికి అందించిన ఎడల వెంటనే సదరు వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సమాచారాన్ని అందించవలసినటువంటి ఫోన్ నెంబర్ డయల్ 112 కు తెలియ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

త్రాగునీరు అందించలేని ప్రభుత్వాలెందుకు ?

- సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి సూటి ప్రశ్న

ఏలూరు,మేజర్న్యూస్: జిల్లాలో స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించలేని ప్రభుత్వాలు ఎందకు ఉన్నట్లని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున ఆపార్టీజిల్లాకార్యదర్శి ఎ.రవి సూటిగా ప్రశ్నించారు. ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పటికే కలుషిత నీరు త్రాగు అతిసార వలన ఇద్దరు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. కారం బుజ్జమ్మ, దేవల మరణానికి ఈ ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుందని అడిగారు. ఏజెన్సీ ప్రాంతంలోని కురుములతోగు, కొత్తూరులలో అతిసార వలన13మంది అస్వస్థతకు గురయ్యారని, వీరంతా వాంతులు, విరేచనాలతో ఆసుపత్రులపాలైనారని తెలిపారు. గతంలో ఏజెన్సీ ప్రాంతంలో 20 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారని, అయినా పాలకవర్గాలకు కనువిప్పు కాలేదని తీవ్రంగా విమర్శించారు. కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో చెలమాల నీళ్ళే దిక్కని వాపోయారు. ప్రత్యేకించి వలస గిరిజనుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యవైఖరి అనుసరిస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే అతిసార నివారణా మార్గాలు, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కళారత్న కెవి సత్యనారాయణకు ఆటా ఆహ్వానం

ఏలూరు,మేజర్ న్యూస్: అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని అమెరికా తెలుగు అసోసియేషన్ – ఆటా వేడుక లను ఎంతో ఘనంగా 2024 జూన్ 7,8,9 తేదీలలోఅట్లాంటాలో జరగబోతున్నవి. ఈ కార్యక్రమానికి ఏలూరుకు చెందిన ప్రముఖ కూచిపూడి నృత్య దర్శకులు కళారత్న కెవి సత్యనారాయణ అమెరికా తెలుగు అసోసియేషన్ ఆటా ఆహ్వానించింది. ఈ ఉత్సవాలలోఆయన అట్లాంటాలోని నృత్య కళాకారులతోగోదా కళ్యాణం కూచిపూడినృత్యరూపకాన్ని ప్రదర్శించబోతున్నారు.మే నెల 3వ వారం నుండి ఆగస్టు నెల చివరి వరకు అమెరికా సంయుక్త రాష్ట్రాల పర్యటించబోతున్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కళారత్న కెవి సత్యనారాయణ 35 సంవత్సరాలుగా ప్రతి వేసవి సెలవులలో అక్కడి విద్యార్థినీ విద్యార్థులకు కూచిపూడి శిక్షణ తరగతులు నిర్వహించడమే కాకుండా మన తెలుగు సాహిత్యాన్ని ప్రతిబింబించే విధంగా కూచిపూడి నృత్య రూపకాలను అక్కడి కళాకారులతో ప్రదర్శించుచున్నారు. ఇప్పటికీ అమెరికా సంయుక్త రాష్ట్రాలను 35 సార్లు పర్యటించడమైంది. అక్కడ ప్రముఖ సంస్థలైన ఆట,తానా, నాటా, నాట్స్, బాటా, సిలికానాంధ్ర,టెన్ టెక్స్,డిటిఏ ఇంకా ఎన్నో ప్రముఖ తెలుగు సంస్థలలో,అమెరికాలోని ప్రముఖ హిందూ దేవాలయాలలో ప్రదర్శనలు ఇచ్చి ఎన్నో అవార్డులు, సన్మానాలు ప్రశంసలు పొందారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల తనీఖీలు

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,డిఎస్పి ఈ శ్రీనివాసులు ఆదేశాలపై ఏలూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్,ఎస్ఐలు మదీనా భాష రవితేజ సిఏపిఎఫ్ పోలీస్ సిబ్బంది,స్టేషన్ సిబ్బందితో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కొత్తపేట సమస్యాత్మక ప్రాంతాలలో కార్డాన్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డాన్ సర్చ్ లో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి ఏమైనా అనుమానాస్పదమైనటువంటి సామాన్లను ఉన్నది లేనిది అనే విషయాలపై క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతమైన కొత్తపేట ప్రాంతంలో ఇప్పటికే పికెట్ ను ఏర్పాటు చేసినట్లు, ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించే లాగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని,వారు ఈ ఫోన్ నెంబర్‌డయల్112కు తెలియచేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వాసవి మాత జయంతి మహోత్సవములో పాల్గొన్న అప్పల నాయుడు

ఏలూరు,మేజర్న్యూస్: ఆర్యవైశ్యుల కుల దైవమైన శ్రీ వాసవి మాత జయంతి మహోత్సవముల సందర్భంగా వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి నత్రము,ఏలూరుయాజమాన్యకమిటీ వారి ఆధ్వర్యంలో ,నగరంలోని అన్ని ఆర్యవైశ్య సంఘా లు, వాసవి క్లబ్ ల సహకారంతో శ్రీ వాసవీ మాత జయంతి ఉత్సవముల కమిటీ 2024 వారిచే వాసవీ మాత జయంతి ఉత్సవములు వైభవంగా జరుపుచున్నారు..

దానిలో భాగంగా శుక్రవారం సాయంత్రం 6గంటలకు శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి సత్రం నుండి అంబికా దర్బార్ బత్తి వారి సౌజన్యంతో వైభవంగా అమ్మవారిరథయాత్ర,102మందిఆర్యవైశ్య కన్యలు,సువాసీన్ల తో వేలాదిగాఆర్యవైశ్యులచే మహాఊరేగింపుజరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పల నాయుడు పాల్గొన్నారు.